# మనమంతా ప్రజా సేవకులం

- కలసి కట్టుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా పని చేద్దాం
- పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తప్పవ్
- అధికారుల్లో ఇంకా మార్పు రావాలి: ఎమ్మెల్యే సింధూర రెడ్డి



**అనంతపురం జనవరి 03 నవభూమి** మనమంతా ప్రజాసేవకులమని బాధ్యతగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. నల్లమాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి సునీతా భాయి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల నుంచి అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటికి అధికారులు సరైన పరిష్కారం చూపకుండా ఆలస్యం చేస్తున్న అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను కార్యాలయాలు చుట్టూ అదే పనిగా తిప్పుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అధికారుల్లో ఇంకా బాగా మార్పు రావాలని సూచించారు. ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు చురకలండించారు. గ్రామాల్లో ప్రజలకు ముఖ్యమైన వాటిలో త్రాగునీరు ,విద్యుత్ ,రెవిన్యూ ,భూ తగాదాలు , వ్యవసాయం ,ఉపాధి పనులు ,గ్రామీణ రోడ్లు ,మౌలిక వసతులు, విద్య ,వైద్యం ,వీధిలైట్లు తదితర సమస్యలను సత్వరమే సంబంధిత అధికారులు అక్కడికక్కడే పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు. మండల కేంద్రంలో 2014లో అప్పటి స్థానిక శాసనసభ్యులు మంత్రిగా పనిచేసిన డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హయాంలో మంజూరైన 250 ఇంటి పట్టాలతో పాటు తాహసిల్దార్ కార్యాలయం వెనక వైపున ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణ జాబితా తనకు ఇవ్వాలని ఎమ్మెల్యే మండలాల తహసిల్దార్ రంగనాయకులను కోరారు. అదేవిధంగా అదేవిధంగా పంటల బీమా ను సకాలంలో ప్రీమియం చెల్లించిన రైతులకే భవిష్యత్ లో పంట నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు సరిపడే వైద్యం మందులు నిల్వ ఉంచుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. మండలంలో సాగునీటి ప్రాజెక్టులో స్థితిగతులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో చెరువు గట్లు కుంటలు గట్లు పటిష్టంగా ఉంచుకునేలా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశానికి హాజరుకాని అధికారులకు తక్షణం నోటీసులు ఇచ్చి వారి నుంచి సమావేశానికి ఎందుకు రాలేదో సమాధానం



రాబట్టాలని స్థానిక ఎంపీడీవో విల్సన్ కు ఎమ్మెల్యే ఆదేశించారు .ఇకపై మండల పరిషత్ సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. గ్రామాల్లో విద్యుత్ ,రెవిన్యూ ,త్రాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు .వాటికీ తక్షణం పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు స్థానిక నల్ల మాడ సర్పంచ్ భారతి ,పులగంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ,జడ్పీటీసీ ,ఎంపీటీసీలు, తహసిల్దార్ రంగనాయకులు ,ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, సిఐ నరేంద్ర రెడ్డి, ఎస్సై దాదా పీర్ ,ఎంఈఓ సురేష్ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రామచంద్ర వ్యవసాయ అధికారి సుమతి ఇరిగేషన్ అధికారి నిరిషా, పంచాయతీ రాజ్ సాయి తేజ, హార్టికల్చర్ అధికారి నవీన్, విద్యుత్ ఏఈ రామ సురారెడ్డి , పశు వైద్య అధికారి రవినాయక్, మండల టీడీపీ కన్వీనర్ మైలె శంకర్, ఏపీవో సూర్యనారాయణ, వెలుగు సిసి నరసింహారెడ్డి తదితర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






ఆషా సంస్థ ద్వారా ఎంఈఓకి

# చిరు సత్కారం

- ఆషా కార్యాలయంలో సావిత్రిబాయి పూలేకు నివాళులు



**రేణిగుంట,జనవరి3(నవభూమి):** భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం రేణిగుంట పట్టణంలోని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఎంఈఓ ఇందిరా దేవిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ భారతదేశంలో ని మహిళలు విద్యావంతులు కావాలన్నా సంకల్పంతో పూణేలో మొట్టమొదటిసారి బాలికల పాఠశాలను సావిత్రిబాయి పూలే ప్రారంభించారని అన్నారు. అంతటి మహనీయురాలని మరించుకోవటం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రంగనాథ్,ఆషా



సంస్థ సూపర్వైజర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.



## రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మైలవరం ఎమ్మెల్యే వసంత








**గుంటూరు:(జి.కొండూరు నవభూమి ప్రతినిధి ,జనవరి 03):**గుంటూరు జిల్లా మంగళగిరిలోని చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఎ) కార్యాలయంలో ప్రాంతీయ రెవెన్యూ కాన్ఫరెన్స్ లో ఎన్టీఆర్ జిల్లా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాదు ఆధ్వర్యంలో సమావేశం జరగగా,జోన్-2 పరిధిలోని కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కాన్ఫరెన్స్ కు కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే ఈ సమావేశంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెస్ సిస్టం (%ూ+=ూ%) లో వచ్చిన అర్జీల పరిష్కారం, ఫ్రీ హెూల్డ్ భూముల పరిశీలన, 22 ఏ భూముల అక్రమాలు,ఇతర రెవెన్యూ, భూ సంబంధ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు.

## ఎమ్మెల్యే వసంతను మర్యాదపూర్వకంగా కలిసిన కోమటి సుధాకర్,అప్పసాని సందీప్

**నందిగామ:ఐతవరం:(జి.కొండూరు నవభూమి ప్రతినిధి,జనవరి03):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ను,మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోమటి సుధాకరరావు, అప్పసాని సందీప్ లు కలిసి ఐతవరం గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం కలిశారు. అనంతరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు....కోమటి సుధాకరరావు, అప్ప సాని సందీప్ పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



### పశ్చిమ ప్రాంత ప్రజల వైద్య

# ప్రదాత ప్రజా నాయకుడు



మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర



**యర్రగొండపాలెం-నవభూమి:** డాక్టర్ మన్నే రవీంద్ర దశాబ్దాల పాటు ఈ పశ్చిమ ప్రాంతంలోని ప్రజలతో మమేకమై వృత్తిపరంగా సామాజికపరంగా ప్రజలకు సేవ చేస్తూ తన జీవన పయనాన్ని సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో పేదల డాక్టర్‌గా పేరు గడించారు.వృత్తి వైద్యం అయినప్పటికీ.. ప్రవృత్తి రాజకీయం ఇక్కడే జన్మించి తన స్వశక్తితో ఎదిగారు.ఆయన కుటుంబ సభ్యులందరూ వైద్యులే.ఆయన యర్రగొండపాలెంలో ప్రజా వైద్యశాలను స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్న మంచి డాక్టర్ అందుకే ఆయనకు ఆ పేరు.ఆచరణలో కూడా ప్రజల వైద్యశాలగా స్థిరపడింది. గ్రామీణ పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వైద్యులు వివిధ రూపాల్లో దోచుకుంటుంటే గ్రామీణ పేదల కష్టాన్ని దగ్గరగా చూసిన నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలకు వైద్యాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. నిరక్ష్యరాస్యులు, అమాయకులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఆయనకు ధనిక, పేద అనే తారతమ్యం లేదు. వైద్య పరీక్షలు నిర్ధారించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లో రోగ నిర్ధారణ చేయడంలో ఆయనకు ఎవరూ సాటిరారు. రోగుల కుటుంబాలతో మమేకమై.. వారి కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ప్రేమను, ఆప్యాయతను పంచుతారు. డాక్టర్ మన్నే రవీంద్ర రోగులపట్ల చూపిస్తున్న వాత్సల్యమే సగం రోగాలను నయం చేసేది. అనేకమంది యువ వైద్యులను ప్రోత్సహించి వారికి తగిన సలహాలు, సూచనలు ఇస్తుంటారు. ఎన్నికల ముందు ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా నూతన ఆసుపత్రిని ప్రారంభించారు.వైద్య రంగాన్ని వ్యాపార దృష్టితో కాకుండా మానవతా దృక్పథంతో చూడాలని ఎప్పుడూ ఆయన చెబుతుండేవారు.ఈ తరం వైద్యులు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుంటే సమాజంలో విలువలు, విశ్వసనీయత పెరుగుతాయి. రాజకీయాల్లోకి ప్రవేశించిలి..డాక్టర్ మన్నే రవీంద్ర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసేవారు. క్రమశిక్షణ, విషయ పరిజ్ఞానం, సమయస్ఫూర్తి, ఏకాగ్రత ఆయనలో ఉన్నాయి. ఆయన ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ. అన్నింటికంటే సహృదయత, జాలి, దయ, దాతృత్వ స్ఫూర్తి ఆయనను ఉన్నత శిఖరాలపై నిలిపాయి.చదువు లక్ష్యం సంపాదన కోసం కాదు.. విద్య వివేకాన్ని, సృజనాత్మకతను, సంస్కారాన్ని అందించాలని అంటారు. విద్యార్థి దశ నుంచే గ్రామీణ పేదలకు వైద్యం అందించాలనే తపన ఆయనలో ఉండేదని తెలుస్తోంది. ఈ పశ్చిమ ప్రాంత రాజకీయాలలో తనకంటూ ఒక మార్కును వేసిన గొప్ప నాయకుడు మన్నే రవీంద్ర. గతంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా పనిచేశాడు.చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని బలంగా నమ్మేవారు. పశ్చిమ ప్రాంతానికి ఆయన నిలువెత్తు నిదర్శనం, మహెూన్నత మానవత్వం, సమున్నత వ్యక్తిత్వం సమాజంలో విలువలు, విశ్వసనీయతకు ప్రతిరూపం డాక్టర్ మన్నె రవీంద్ర.



### బిఆర్ నర్సింగ్ విజయ నగేష్ డిఈడి కాలేజీలో చింతమనేని

# జన్మదిన సందర్భంగా దుస్తుల పంపిణీ

**దెందులూరు జనవరి3 నవభూమి** దెందులూరు శాసనసభ్యులు లిచింతమనేని ప్రభాకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దెందులూరు గ్రామంలో నర్సింగ్ కాలేజీ సెక్రటరీ కస్పాండెంట్ నూకరాజు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగినది . కళాశాలలో అనేక మహెూన్నతమైన సేవా దృక్పథం కలిగినటువంటి వ్యక్తుల జన్మదినోత్సవం, సమాజానికి సేవ చేసే వ్యక్తులు యొక్క గొప్పదనం గురించి తెలియజేస్తూ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. మరి మన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారి యొక్క సేవలను విద్యార్థులకు ,వృద్ధులకు తెలియజేసి వారి యొక్క జన్మదినోత్సవాన్ని వృద్ధుల సమక్షంలో ఘనంగా జరపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రగతి కళాశాల కరస్పాండెంట్ మోటపర్తి రాజా ,రిటైర్డ్ మాస్టర్ వెంకటాద్రి . దేవినేని తులసిదాస్, బ్రహ్మం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# ఘనంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**చింతామనేనికి శుభాకాంక్షలు తెలిపిన గోపన్నపాలెం టిడిపి నాయకులు**






**దెందులూరు–నవభూమి:** శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి ఫైర్ బ్రాండ్ చింతామనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగ వేలాదిమంది నాయకులు కార్యకర్తలు మధ్య నిర్వహించారు. దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు ఆధ్వర్యంలో దెందులూరు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గోపన్నపాలెం పంచాయితీ గ్రామ నాయకులు. గ్రామ పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు మారగా ని సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ కోలాంటి భవాని ప్రసాదు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి,రామురవి జనసేన నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కొండేటి,హనుమంతు.సుబ్బారావు ,రాము ,బాలాజీ . మరియు సెక్రటరీ స్టానిష్ బాబు చింతమనేని ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు., సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.....

# ఆఫర్లు ప్రకటించిన ప్రతాప్ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎస్ మొబైల్ మరియు ఎలక్ట్రానిక్స్

**దెందులూరు జనవరి** అత్యంత నాణ్యమైన తక్కువ ధరలకు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి సందర్భంగా మొబైల్ ఫోన్ కొనేవారికి ప్రత్యేకమైన ఆఫర్లను అందిస్తున్నామని మా వద్ద అన్ని రకాల మొబైల్స్ ఫోన్లు. ఎలక్ట్రానిక్ సామాన్లు దొరుకుతాయని దెందులూరు గ్రామానికి చెందిన వి ఎస్ మొబైల్ మరియు ఎలక్ట్రానిక్స్. ప్రతాప్ మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాపుల నిర్వాకులు వేముల ప్రతాప్ ,వేముల రామకృష్ణ కిషోర్ తెలిపారు. ఏలూరులోని నవయుగ హోటల్ పక్కన రామచంద్రరావు పేటలో ప్రతాప్ మొబైల్ మరియు ఎలక్ట్రానిక్ షాపు మరియు వి ఎస్ మొబైల్ షాపు అందరికి అందుబాటు ధరల్లో అన్ని రకాల అన్ని మోడల్స్ మొబైలు సరికొత్త మోడల్ ఆఫర్ మొబైల్స్ మావద్ద లభించునని ప్రతాప్ తెలిపారు ఖాతాదారులు ప్రతి ఒక్కరు తమ మొబైల్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నూతన సంవత్సరం సంక్రాంతి సందర్భంగా అందరికీ ఖాతాదారులకు వేముల ప్రతాప్ రామకృష్ణ కిషోర్ శుభాకాంక్షలు తెలిపారు






## స్వయం సహాయక సంఘాల సభ్యులు

# తీసుకున్న రుణాలు చెల్లించాలి

- అలా చెల్లిస్తేనే మీకు కొత్తగా రుణాలు వస్తాయి
- రుణాలు చెల్లించకపోతే డీఫాల్ట్‌లో పడుతారు.. అది మీకే నష్టం
- స్వయం సహాయక సంఘాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 03 నవభూమి** రాప్తాడు నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు నిర్ణీత సమయంలో చెల్లించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఇటీవల రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో కొందరు తీసుకున్న రుణాలు చెల్లించడం లేదన్నారు. పైగా ఎమ్మెల్యే చెప్పారని అందుకే చెల్లించడం లేదని ప్రచారం ఎక్కువగా సాగుతోందన్నారు. ఇలాంటి ప్రచారాలు ఎవరూ నమ్మవద్దని ఎమ్మెల్యే సునీత అన్నారు. మూడు మండలాల్లో మొత్తం 3003 స్వయం సహాయక సంఘాలు ఉండగా.. ఇందులో ఏ గ్రేడ్ 1871, బీ గ్రేడ్ 945, సీ గ్రేడ్ 182 ఉన్నాయన్నారు. రుణాలు చెల్లించని గ్రూపులు సీ గ్రేడ్ లోకి వెళ్లాయన్నారు. దీని వలన వారు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. భవిష్యత్ లో వారికి రుణాలు వచ్చే అవకాశం లేదన్నారు. స్త్రీ నిధి, ఉన్నతి వంటి పథకాల కింద కేవలం రూపాయి వడ్డీకే రుణాలు అందిస్తున్నారన్నారు. మరోవైపు ఎస్సీ, ఎస్టీలకు సున్నా వడ్డీకే రుణాలు అందిస్తోందన్నారు. ప్రస్తుతం వీటిలో చాలా మంది రుణాలు చెల్లించలేదన్నారు. ఇలా రుణాలు చెల్లించపోవడం వలన కొత్తగా రుణాలు వచ్చే అవకాశం ఉండదన్నారు. దీని వలన గ్రూపులు డీఫాల్ట్ లోకి పడుతాయన్నారు. కొంత మంది యానిమేటర్స్ గ్రామాల్లో ఉన్నప్పటికీ స్వయం సహాయక సంఘాలకు ఈ విషయాలపై అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారన్నారు. యామినేటర్స్ కచ్చితంగా స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఎప్పటికప్పుడు చెల్లించాల్సిన రుణాలు, కొత్తగా వచ్చే వాటి గురించి తెలియజేయాలన్నారు. క్రమం తప్పకుండా చెల్లింపులు చేసి ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.





# చదువంటే ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాదు

- వ్యవసాయ రంగం వైపు కూడా యువత రావాలి
- అది పాఠశాల స్థాయి నుంచే బీజం పడాలి
- విద్యా వైజ్ఞానిక సదస్సులో ఎమ్మెల్యే పరిటాలసునీత








**అనంతపురం బ్యూరో జనవరి 03 నవభూమి** చదువంటే కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాదని.. ఇంకా చాలా రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రం సమీపంలోని మోడల్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, పరిశోధన శిక్షణా సంస్థ, సమగ్రశిక్ష వారు నిర్వహించిన అనంతపురం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన – 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించిన విద్యా వైజ్ఞనిక ప్రదర్శన విజేతలుగా నిలిచిన మండలానికి ముగ్గరు చొప్పున ఇక్కడ ప్రదర్శనలు నిర్వహించారు. వీరిలో 6మంది విజేతలకు ప్రకటించారు. ఈ 6మందిలో ఇద్దరు రాష్ట్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుంది. విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను ఎమ్మెల్యే సునీత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6మంది విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. ఏదైనా పోటీల్లో పాల్గొంటే మన శక్తి మేర కష్టపడి మన ప్రతిభ చూపాలని.. జయాపజయాలు వస్తుంటాయి పోతుంటాయని.. కానీ పట్టుదల, శ్రమను మాత్రం విస్మరించవద్దన్నారు. ఒకప్పుడు తాను అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చానని.. ఆ రోజు భర్తను కోల్పోయి, పిల్లలు కూడా ఇబ్బందులు పడే పరిస్థితుల్లో కఠినమైన పరిస్థితుల్ని చూశానన్నారు. అప్పుడు కష్టాలు తట్టుకున్నాను కాబట్టే ఈ రోజు నిలబడ్డానన్నారు. మరోవైపు విద్యార్థులు చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకోవాలని సూచించారు. ఏదో కష్టపడి చదివితే సాఫ్ట్ వేర్ ఇంజనీరో, డాక్టరో కావచ్చన్న అభిప్రాయం చాలా మందిలో ఉందన్నారు. చదువంటే అవి రెండే కాదని.. ఇంకా చాలా రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయం గురించి మనం తినే తిండి గింజలు ఎలా వస్తాయో కూడా యువతకు తెలియకుండా పోతోందన్నారు. అందుకే వ్యవసాయం రంగం గురించి ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వ్యవసాయంలో రాణిస్తే.. ఉన్నత ఉద్యోగాల కంటే ఎక్కువసంపాదించవచ్చన్నారు.విద్యా వైజ్ఞానికి సదస్సులో గెలుపొందిన 6మంది విద్యార్థులకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరుపున లక్ష రూపాయలు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. మోడల్ స్కూల్లో నెలకొన్న సమస్యల్ని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కాంపౌండ్ వాల్, సీసీ రోడ్డు, కారిడార్లో కొత్తగా బండలు వేయించడం, ఆట స్థలం చదును చేయించడం, హాస్టల్ రూములు, టాయిలెట్స్ రిపేరి వంటివి ఉన్నాయన్నారు. పాఠశాలకు అవసరమైన నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ తోపాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ని కోరగా.. ఆయన వెంటనే ఎంపీ ల్యాడ్స్ నుంచి 5లక్షలు రూపాయలు ప్రకటించారు. ఎంపీకి ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా కృతజ్ఞతలుతెలియజేయడంతో పాటు కలెక్టర్ కు ఎంపీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన టిడిపి యువ నేత. శ్రీనివాస్ హార్వెస్టర్ సరఫరా అధినేత శ్రీనివాస్ యాదవ్



**దెందులూరు జనవరి 3 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ జన్మదిన సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు చింతమనేని ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దెందులూరు మండలం రామారావు గూడెం గ్రామంలోని యాదవుల పేట చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు. శ్రీనివాస హార్వెస్టర్ సరఫరా అధినేత పేరం శ్రీనివాస్ యాదవ్ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు బొకేలు అందజేసి నూతన సంవత్సర మరియు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు రామారావు గూడెం తెలుగుదేశం పార్టీ నాయకులు పేరం ఏసుదాసు. రాజు బోయిన రమేష్. పేరం నాగరాజు. నాగం శ్రీనివాసరావు. పాకనాటి గణేష్ . రావి నాగరాజు.

# మహిళల హక్కుల కోసం పోరాడిన మహిళ సావిత్రిబాయి పూలే

### జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం జనవరి 03 నవభూమి** సావిత్రి బాయిపూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. మొదట సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని నమ్మి భర్త అడుగుజాడల్లో నడిచి, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, మహిళల హక్కుల సాధన కోసం సావిత్రి బాయి పూలే ఎంతో కృషి చేశారని ఆమె కొనియాడారు. ప్రతి ఒక్కరు వారి స్ఫూర్తిని కొనసాగించినపుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు నడుంబించాలన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి సమాజం పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామచంద్రా రెడ్డి ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొనారు.

# కొవ్వలి హైస్కూల్లో పేపర్ రాజు ఆధ్వర్యంలో చింతమనేని జన్మదిన వేడుకలు

**దెందులూరు** మండలం కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్లో హెచ్ఎం శర్మ. టిడిపి కీలక నాయకులు కసుకుర్తి రామకృష్ణ. కొవ్వలి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పేపర్ ఏజెంట్ రాజు ఆధ్వర్యంలో చింతమనేని జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



## పుల్లలచెరువు మండలంలోని యం.యన్. డి.కె.హై స్కూల్‌లో

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

- ప్రధానోపాధ్యాయుడు వేముల వీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ
- ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలతో సత్కారం





**పుల్లలచెరువు-నవభూమి:** పాఠశాల ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులైన కీర్తి, నాగమణిలను ఘనంగా సన్మానించడం జరిగినది.. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు వేముల వీరయ్య ఉపాధ్యాయునీలు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని, సమాజంలో రుగ్మతలను రూపుమాపేందుకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. విద్య ద్వారానే మహిళా లోకానికి విముక్తి అని బలంగా నమ్మి దేశంలోనే మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని, ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యం. యన్. డి. కె. హై స్కూల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు, విద్యార్థి, విద్యార్థినీలు, పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే సేవలు అమూల్యమైనవి

- బాలబాలికలు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చే విధంగా, ఆర్థికఅభివృద్ధి సాధించే విధంగా తయారుకావాలి
- 50 వేలమంది బాలికలకు స్వీయ రక్షణ నైపుణ్యాలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ఏపీ రాష్ట్రాన్ని అక్షరాస్యత లో ముందుంచాలి
- ఆర్డీటి డైరెక్టర్ విశాల ఫెర్రర్






**అనంతపురం బ్యూరో జనవరి 03 : నవభూమి** శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం, కొర్రపాడు గ్రామంలో సాంఘిక సంక్షేమ పాఠశాలలో మిషన్ శక్తి%ు% కిషోరి వికాసంలో భాగంగా అనంత బాలికల రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత ఓవరాల్ డెవలప్మెంట్ అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఆర్డిటి డైరెక్టర్ విశాల ఫెర్రర్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే గారి 194 వజన్మదినోత్సవం సందర్భంగా వారి గురించి చెప్పాలంటే భార్యా, భర్తలు ఇద్దరూ కలిసి సమాజం కోసం చేసిన సేవలు అమూల్యమైనవన్నారు. ఈ రోజుల్లో సమాజంలో మాధ్యమాల ద్వారా వార్తాపత్రికలలో, టీవీలలో మహిళల పట్ల, బాలికల పట్ల ఉన్నటువంటి చిన్న చూపు, వారి అభివృద్ధి, మహిళలకు ఇస్తున్నటువంటి వారి ప్రాధాన్యత చూస్తున్నారని, అదే విధంగా సావిత్రిబాయి పూలే కాలంలో పరిస్థితి ఏ విధంగా ఉండేదో ఒకసారి ఆలోచించాలని, అలాగే ఈరోజు సభావేదిక పైన, ముందువైపున, జిల్లా అధికారులుగా మహిళలు, వివిధ స్థాయిలలో అత్యుత్తమ స్థాయిల నందు మహిళలు ఉన్నారని, వీటన్నింటికీ ఆనాడు సావిత్రిబాయి పూలే లాంటివారు చేసిన గొప్ప కృషి. కార్యక్రమాల వలన మహిళలు ఈ విధంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. చదువు లేని సమయంలో సామాజిక సమస్యలను గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి వాటిని చైతన్యపరిచి స్కూల్ లను ఏర్పాటుచేసి మహిళా అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. జిల్లాలోని 100 పాఠశాలలలో సుమారు 50 వేలమంది బాలికలు స్వయ రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత , ఓవరాల్ డెవలప్మెంట్ అనే అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆర్డిటి డైరెక్టర్ విశాల ఫెర్రర్ మాట్లాడుతూ.. బాలికలు అన్ని రంగాలలో ముందుండే విధంగా సూపర్ గర్ల్స్, స్వయం రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత మరియు ఓవరాల్ డెవలప్మెంట్ అనే అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఐదు అంశాలపై అవగాహన ఏర్పాటు చేయడం జరిగిందని వీటిలో మీరు పట్టు సాధించి జీవితంలో మీకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఒకరి పైన ఆధార పడకుండా మీ రక్షణ మీ చేతుల్లో ఉండే మెలగాలని అన్నారు. సమాజంలో మన చుట్టుపక్కల సమస్యలను ప్రశ్నించే విధంగా ప్రతి ఒక్కరూ తయారుకావాలని, వాటిని పరిష్కరించే మార్గాలను అన్వేషించాలన్నారు. అనంతరం %హ్‌తీఅస్త్రేష్ట్రబఅఱఅస్త్ర ంవశ్రీఙవం% అనంతపురం జిల్లాలోని 50 వేల మంది బాలికలకు స్వయం రక్షణ నైపుణ్యాలను అందించడం కోసం జిల్లాలోని 100 విద్యాసంస్థలలో మిషన్ శక్తి మరియు మిషన్ వికాసం కార్యక్రమంలో భాగంగా రూపొందించబడిన శిక్షణ కార్యక్రమం పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏపీడీ వనజా అక్కమ్మ, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, ఐసీడీఎస్ సిడిపిఓ శ్రీదేవి, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## చింతమనేని జన్మదిన సందర్భంగా దెందులూరులో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

### చేసిన ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మహేష్ యాదవ్





**దెందులూరు జనవరి 3 నవభూమి** దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన సందర్భంగా ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో దెందులూరు గ్రామంలో ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం. దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. మాజీ పబ్లిక్ ప్రభుత్వం న్యాయవాది వీరమాచనేని ప్రభాకర్. నియోజవర్గ క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్. టిడిపి నేత సంపంగి వేణుగోపాల తిలక్ ల తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన సందర్భంగా దెందులూరు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తులను కోడిగుడ్లను ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ స్థానిక టిడిపి నేతలతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్. జిల్లా నాయకులు షేక్ జహీర్ అహ్మద్ .టిడిపి నాయకులు మురళీకృష్ణ. వార్డ్ నెంబర్ బాలకృష్ణ. పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం జనవరి 03 నవభూమి** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు హనుమంతు రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తిమ్మాపురం గ్రామంలోని వారి స్వగృహం కు చేరుకుని హనుమంతు రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అలాగే రాప్తాడు మండలం పాలచెర్ల గ్రామానికి చెందిన వై.ఆర్ సీపీ పార్టీ వీరా అభిమాని బోయ లింగమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బోయ లింగమయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అలాగే రాప్తాడు మండలం హంపాపురం గ్రామానికి చెందిన జానిగొండ విజయ గత వారం రోజుల క్రితం గుండె పోటుతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హంపాపురం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు.





### మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు

# చందుపై ఎస్పీకి ఫిర్యాదు

- వైఎస్ఆర్ అనుకుంటే మిమ్మల్ని మొద్దుశీనుతో చంపించే వాడన్న చందు
- సీఎం చంద్రబాబు, నారా లోకేష్ పై గతంలో అనుచిత వ్యాఖ్యలు
- తాజాగా ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నాయకులు
- తోపుదుర్తి చందు అరెస్ట్ తప్పదా..?



**అనంతపురం జనవరి 03 నవభూమి** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి చందు పై చర్యలు తీసుకోవాలని రాప్తాడు తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి టిడిపి అధినేత చంద్రబాబు ఆయన కుమారుడు నారా లోకేష్ పై ఇష్టానుసారం దూషణలకు దిగారు. అవి నేటికీ సోషియల్ మీడియాలో ఉన్నాయి. రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలానికి చెందిన పరుశురాం, కనగానపల్లి మండలానికి చెందిన విజయ్ కుమార్ ఇవాళ జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ను వ్యక్తిగతంగా దూషించడమే కాకుండా వైషమ్యాలు సృష్టించే విధంగా ప్రకాష్ రెడ్డి సోదరుడు చందు వ్యాఖ్యలు చేశారని ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. చందు కొంతమంది సమక్షంలో రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం వేదికగా చెప్పరాని భాషలో చంద్రబాబు, లోకేష్ లపై దూషణలకు దిగారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అనుకొని ఉంటె ఆ రోజే మొద్దు శీను తో మిమ్మల్ని చంపించే వాడని వ్యాఖ్యనించారు. ముఖ్యమంత్రిని ఆయన కుమారుడిని, వారి కుటుంబాన్ని అవమానీయ పద్ధతిలో నిందిస్తూ, అవమానిస్తూ, బెదిరిస్తూ, రాజకీయ పార్టీల కార్యకర్తల మధ్య వైషమ్యాలను సృష్టించే విధంగా వీడియో చేసిన విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అప్పట్లో మాట్లాడిన వీడియోని పెన్ డ్రైవ్ ను ఫిర్యాదుతో పాటు అందజేశారు. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులపై పెద్ద ఎత్తున కేసులు నమోదవుతున్న నేపథ్యంలో.. తాజాగా తోపుదుర్తి చందు పై చేసిన ఫిర్యాదును పోలీసులు సీరియస్ గా తీసుకుంటే అరెస్టులు తప్పవని భావిస్తున్నారు...

# యువతీ యువకులు క్రీడలలో రాణించాలి

### పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ






**అనంతపురం, డిసెంబర్ 03: నవభూమి** యువతీ యువకులు క్రీడలలో రాణించాలని పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మినారాయణ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, అనంతపురం ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్సాహంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మినారాయణ, గౌరవ అతిథులుగా శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ రమేష్ బాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి జెస్సి, ఇటుకల పల్లి ఎస్ఐ విజయ్ కుమార్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇన్చార్జి జి. శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువత క్రీడాలలో రాణించాలని పేర్కొన్నారు. క్రీడల ద్వారానే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించడం కోసం ఇటువంటి క్రీడల పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. అలాగే క్రీడలలో గెలుపు ఓటములు సహజమే కాబట్టి అందరూ సమానంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలో భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం అయినప్పటికీ అంతర్జాతీయ క్రీడలలో మాత్రం చాలా వెనుకబడి ఉందని, కావున ప్రతి ఒక్కరూ పాఠశాల స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాలన్నారు. మన యువత క్రీడలలో ముందు ఉంటూ మన జిల్లాకు రాష్ట్ర మరియు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడల ద్వారా మంచి పేరు తీసుకుని రావాలని పేర్కొన్నారు. అలాగే యువత చదువుతోపాటు క్రీడలలో మంచిగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు– ఈ సందర్భంగా యువతకు కబ్బడ్డి, వాలి బాల్, కోకో, క్రీడలను నిర్వహించడం జరిగింది. మహిళలకు నిర్వహించినటువటి ఖోఖో పోటీల్లో మొదటి బహుమతి ఝాన్సి లక్ష్మి బాయి టీమ్, ద్వితీయ బహుమతి రుద్రమ దేవి రెండవ టీమ్ గెలుపొందాయి. అలాగే కబ్బడిలో మొదటి బహుమతి వివేకానంద టీమ్, ద్వితీయ బహుమతి చిత్రావతి టీమ్ గెలుపొందాయి. అలాగే వాలీబాల్ నందు మొదటి బహుమతి చిత్రావతి టీమ్, ద్వితీయ బహుమతి తుంగభద్ర టీమ్ గెలుపొందాయి. గెలుపొందిన యువతకు ట్రోఫీలు, మెడల్స్ కేంద్ర ప్రభుత్వం జారీ చేయబడిన ప్రశంసాపత్రాలను ఎంపీ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిఫరిలు దాదవలి, రాఘవేంద్ర, త్రిలోక్, సింహాద్రి, రాజారెడ్డి, మరియు ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్, ఆఫిస్ సిబ్బంది జయ మారుతి, సాయినాథ్, మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.

## చింతమనేనికి శుభాకాంక్షలు తెలిపిన మండల టిడిపి అధ్యక్షుడు మిల్లు బాబు, మోతుకురి నాని





**దెందులూరు జనవరి 3 నవభూమి** దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ జన్మదిన సందర్భంగా దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి హేమ శ్రీనివాస్. గ్రామ టిడిపి అధ్యక్షుడు పావులూరి దశరధరామయ్య. చల్ల చింతలపూడి మాజీ సర్పంచ్ ముమ్మడి మోహన్ రావు. మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ. గ్రామ పార్టీ అధ్యక్షుడు వేమన రాముగౌడ్. గాలయగూడెం గ్రామ టిడిపి అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్. పూజారి రాజశేఖర్. టిడిపి నాయకులు వెన్నమనేని రాజా. మద్దా దయానంద రాజు. పూజారి దుర్గారావు. వేగుంట రాణి కిషోర్. గోపన్నపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. మారగాని సత్యనారాయణ. ఏనుగు కేబుల్ శీను. మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు. మండల స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సూరి సమాధి వద్ద నివాళులు అర్పించినమాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం జనవరి 03 నవభూమి** మాజీ ఎమ్మెల్యే దివంగత నేత మద్దెల చెరువు నారాయణరెడ్డి కుమారుడు గంగుల సూర్యనారాయణరెడ్డి అలియాస్ మద్దెల చెరువు సూరి14 వర్ధంతి సందర్భంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే , వైసీపీ నేత ఆయన సమాధికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అలాగే సూరి సతీమణి గంగుల భానుమతి ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూరి అభిమానులు, వైసిపి మండల కన్వీనర్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### అంతర్జాతీయ స్థాయి

# శాస్త్రవేత్తలుగా ఎదగాలి





ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



**బాపట్ల – నవభూమి :** విద్యార్థులు తలచుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడి చదివి అంతర్జాతీయ శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదగాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆకాక్షించారు. పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని,ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.విద్యార్థుల్లో ఉండే ప్రతిభ,నైపుణ్యాలను వెలికితీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. విద్యార్థులను ఇంజినీర్లుగా,వైద్యులుగా,శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని,ఉపాధ్యాయులను కోరారు.ప్రపంచంలోని ప్రతీది సైన్స్ పైనే ఆధారపడి ఉందని,అరచేతిలో ప్రపంచవ్యాప్త సమాచారం మన ముందున్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని తెలిపారు.జిల్లాలో ఇంకా మూఢనమ్మకాలు ఉన్నాయని,వాటిని విడనాడి విజ్ఞానాన్ని నమ్ముకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన ఇంజినీర్లు,వైద్యులు ప్రపంచ దశా దిశనే మారుస్తున్నారని,ఆ దిశగా జిల్లా విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.రాబోయే తరాలు వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాకు దోహదపడాలని,దేశానికి జిల్లా విద్యార్థులు అంబాసిడర్లుగాను,సైంటిస్టులు గాను ఎదిగి మార్స్ నే జయించాలని కోరారు.పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.అలాగే ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోగలిగితే శాస్త్రవేత్తల్లో కూడా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇటువంటి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,తద్వారా కొత్తదనం తెలుసుకొని,మీలోని ప్రతిభా పాటవాలను వెలికితీయాలన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని,మీలో ఉన్న ప్రతిభకు మీరే కారకులన్న సంగతిని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని,మీరు చేసే అద్భుతాలే ప్రపంచస్థాయిలో గుర్తింపునిస్తాయని తెలిపారు.ఇటువంటి ప్రదర్శనల ద్వారా మరింత ముందుకు వెళ్లాలని ఆయన పేర్కొన్నారు.జిల్లా నుండి మొత్తం 25 మండలాల నుండి 175 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనలో పాల్గొని మొత్తంగా 75 ప్రాజెక్టులను ఏర్పాటుచేసి సులభతరంగా వివరించారు.జిల్లాలో ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించిన ఆయన అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి, వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ పురుషోత్తం,ఉప విద్యాశాఖ అధికారులు ఎ.శ్రీనివాసరావు,జి.వెంకటేశ్వర్లు,మండల విద్యాశాఖ అధికారులు డి.ప్రసాదరావు,నిరంజన్,జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ,సైన్స్ కో-ఆర్డినేటర్లు ఎ.శ్రీనివాసరావు,పవని భాను చంద్ర, వై.వై రావు,సికిందర్ మీర్జాన్ వివిధ మండలాల ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులు,మాజీ పట్టణ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు,బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అదే వంశీ,జనసేన కర్లపాలెం అద్యక్షుడు శ్రీకృష్ణ,కారుమూరి అంజనేష్,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మాడుగులలో తెన్నేటి రైతు

# ఉత్పత్తి దారుల సమావేశం

**మాడుగుల జనవరి 3 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో తెన్నేటి రైతు ఉత్పత్తి దారుల సమావేశాన్ని శుక్రవారం స్థానిక కార్యాలయంలో సంస్థ చైర్మన్ పిల్లా అప్పల నాయుడు ఆద్వర్యంలో నిర్వహించారు. గడిచిన ఏడాది కాలంలో సంస్థ నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు త్వరలో నిర్వహించే కార్యక్రమాలు గురించి చర్చించారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ పిల్లా అప్పల నాయుడు మాట్లాడుతూ రైతు పండించిన పంట రైతే స్వయంగా విక్రయించు కోవాలన్న ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోరుతూ ప్రధాని నరేంద్ర మోడీ 2023 సంవత్సరం లో 10 వేల రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటుకు నాంది పలకడం జరిగిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ (ఎస్ ఎఫ్ ఏ సి) అనుగుణంగా విశాఖపట్నం భారతీయ విద్యా కేంద్రం ఆద్వర్యంలో మాడుగుల లో సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 390 మంది సభ్యులతో కూడిన ఈ సంస్థ దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు.కావున తెన్నేటి రైతు ఉత్పత్తి దారులు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు కోట్ని సన్యాసి నాయుడు , ఏ.కొండలరావు .టి గణేష్ , కే.వెంకటరాజు , కే శ్రీను , ఎల్. పోతు రాజు , జ్యోతి , సంస్థ సీ.ఈ.ఓ. సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 జయంత





**అమలాపురం(నవభూమి)** భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని బండారులంక కందులపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్ట బి ఎస్ పి అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొలమూరి మోహన్ బాబు పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు లు మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల మహిళలకు చదువు చెప్పి పాఠశాలలు స్థాపించి దళితులకు అణగారిన వర్గాలకు చదువు నేర్పించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు ఉన్నత కుటుంబంలో పుట్టి తన భర్త అయినా మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో అప్పటికే మహిళలోకం ఎదుర్కొంటున్న అనేకమైనటువంటి సమస్యలపై పోరాటం చేస్తూ సమాజంలో మహిళలు కూడా సగభాగమేనని రుజువు చేశారు సావిత్రిబాయి పూలేడు ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాలలోనూ ముందుండాలని మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొలమూరు మోహన్ బాబు రేవు తిరుపతిరావు తబత్తుల శ్రీనివాసరావు కుడుపూడి శోభారాణి, మామిడి శెట్టి పద్మ, తిప్పర మంజుల దూనబోయిన దుర్గ,సత్యవతి యశోద,కుమారి తదితరులు పాల్గొన్నారు.

## చింతమనేనికి జన్మదిన సందర్భంగా బొకేను అందించిన మండల తెలుగు యువత అధ్యక్షుడు ఏనుగు రామకృష్ణ

**దెందులూరు–నవభూమి:** ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన సందర్భంగా దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామానికి చెందిన దెందులూరు మండల తెలుగు యువత అధ్యక్షులు. ఆర్.కె బోర్ వెల్స్ అధినేత ఏనుగు రామకృష్ణ. గాలాయగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వేగుంట రాణి కిషోర్. టిడిపి నాయకులు మద్దాల దయానందరాజు . పూజారి శ్రీనివాసరావు.జనసేన నాయకులు పెద్దిశెట్టి నాని తదితరులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు బొకేను అందించి శు భాకాంక్షలు తెలిపారు



## ఏసీ బోగీ కింద పొగలు రావడంతో నిలిచిపోయిన జార్కండ్ ఎక్స్ప్రెస్ రైలు



**కోసిగి.జనవరి3(నవభూమి)** మండల కేంద్రమైన కోసిగి రైల్వే గేటులో జార?ండ్ ఎక్స్ప్రెస్ రైలు ఆకస్మిక 40 నిమిషాల పాటు నిలిచిపోయిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది .వివరాలు పరిశీలిస్తే వాస్కో నుండి జాసిద్ధి వెళ్లవలసిన జార?ండ్ ఎక్స్ప్రెస్ కోసిగి రైల్వే స్టేషన్, రైల్వే గేట్ మధ్యలో ఆకస్మికంగా నిలిచిపోయినట్లు స్థానిక రైల్వే అధికారులు తెలిపారు.శుక్రవారం సాయంత్రం సుమారు 40 నిమిషాల పాటు ఏసీ బోగి కింద పొగలు చెలరేగడంతో ఆగిపోయిందని తెలిపారు.దగ్గరలో ఉన్న రాయచూరు స్టేషన్ అధికారులను సంప్రదించి తాత్కాలికంగా బాగు చేయించామని అన్నారు.దీంతో రైల్వే గేట్ వద్ద భారీ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.రైల్వే డబుల్ లైన్ కావడంతో రైళ్ల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడలేదు.

## మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల – నవభూమి :** మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.వివిధ శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.జీవనోపాధి పథకం అనుసంధానంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని కలెక్టర్ చెప్పారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సమర్థంగా చేపట్టాలన్నారు.వారి జీవనోపాధి వృద్ధికి అధికారులు సహకరించాలన్నారు.పాడి గేదెల పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పాడి గేదెలు పంపిణీ చేయాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మండలాల వారీగా లబ్ధిదారుల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు.అనంతరం గేదెల కొనుగోలు ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు.యువతీ యువకుల ఉద్యోగ నియామకాల కొరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని డిపిఓను ఆదేశించారు.ఆక్వా పార్క్ ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక పంపాలని సూచించారు.పిజిఆర్ఎస్‌లో నమోదయ్యే రెవిన్యూ అంశాల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,డిఆర్‌డి ఏపిడి పద్మ,డిపిఓ ప్రభాకర్,మత్స్యశాఖ ఇన్చార్జ్ ఏడి తదితరులు పాల్గొన్నారు.



## ఘంగా సావిత్రిబాయి పూలే జయంతి



**బాపట్ల – నవభుమి :** పట్టణంలో మండల కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులు విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య సావిత్రిబాయి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.బడుగు బలహీన వర్గాల పేద మహిళల చదువుల కోసం మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి చేసిన సేవలు మరువలేరన్నారు.ఈ కూటమి ప్రభుత్వం సావిత్రిబాయి పూలే చిత్ర పటాలను ప్రతి ప్రభుత్వ స్కూళ్లలో ఏర్పాటు చేయాలన్నారు.యువత ఆమెని ఆదర్శంగా తీసుకుని విద్యలో ముందుంటారని అలాగే జ్యోతిరావు పూలే ఆశయాల మేరకు ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని చల్లా రామయ్య కోరారు.ఈ కార్యక్రమంలో తమలపాకుల భాస్కరరావు,మార్పు మెర్సీ,కొమ్మినేని లక్ష్మీనారాయణ,ఆకురాతి విష్ణుమూర్తి,భోగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలేకి ఘన నివాళులర్పించారు.

## అక్రమ ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోండి



**బాపట్ల – నవభుమి :** కర్లపాలెం మండలంలోని దుండివారిపాలెం యాజలి పంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని చర్యలు తీసుకోవాలని జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు కొచ్చర వినయ్‌రాజు భూగర్భ గనుల శాఖ అధికారులకు పిర్యాదు చేశారు. ఈ నేపధ్యంలో ఆ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ స్నేహ శుక్రవారం అక్రమ ఇసుక తవ్వకాలను తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. వారితో పాటు పర్రె కోటయ్య, వినయ్‌లు ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాలను చూపించి నమోదు చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

## వాహనదారులు ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

### బాపట్ల రూరల్ సీఐ కే.శ్రీనివాసరావు

**బాపట్ల – నవభుమి :** వాహనాల తనిఖీలో భాగంగా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వద్ద బాపట్ల రూరల్ సీఐ కే.శ్రీనివాసరావు శుక్రవారం వాహన పత్రాలు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుంటే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలి లేకుంటే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.



## మాజీ సైనికుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



**బాపట్ల – నవభుమి :** మాజీ సైనికుల కోరకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు కోసం జనవరి 5వ తేదీన మంగళగిరిలో జరగనున్న మాజీ సైనికుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు చేయని విధంగా మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మాజీ సైనికులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వంచే కార్పొరేషన్ ఏర్పాటు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అడహాక్ కమిటీ బ్కెలా ఆమోదం కోసం మాజీ సైనికులు ఏర్పాటు చేస్తున్న మెగా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. 26 జిల్లాలలో మెజారిటీ మాజీ సైనిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ సైనికులు నడుంబిగించారన్నారు. జిల్లా నుంచి మెజారిటీ యూనియన్‌ల ప్రతినిధులు పాల్గొంటున్నట్లు తాండ్ర తెలిపారు. మాజీ సైనికులకు కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ ఎటువంటి ప్రలోభాలకు లొంగని దీట్కెన ఏపీ స్టేట్ కమిటీ ఏర్పాటుకు రాష్ట్రంలోని మాజీ సైనిక సోదరులు అందరూ సహకరించాలని తాండ్ర పిలుపునిచ్చారు.

## పరిసరాలలో వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తల తీసుకోవాలి



**బాపట్ల – నవభుమి :** ఇంటి పరిసరాలలో వ్యాధులు ప్రభలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి అవగాహన కల్పించారు.బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డులలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.పట్టణంలో గృహాల వద్ద పనికిరాని కూలర్లలో,తొట్టెలలో,కొబ్బరి బొండాలలో నిలిచిన నీటిని సిబ్బంది ద్వారా తొలగించి ద్రావణాన్ని పిచికారి చేశారు.అనంతరం కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు.ఇంటి పైన గల వాటర్ ట్యాంకులపై దోమలు జొరబడకుండా మూతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడేగా పాటించి డెంగ్యూ లాంటి వ్యాధుల భారి నుండి రక్షణ పొందగలమన్నారు.వార్డులలో ప్రతిరోజు ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్ కరుణ,పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చీడికాడలో సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలు

**మాడుగుల జనవరి 3 నవభూమి** మాడుగుల : నియోజక లోని చీడికాడ మండలం లోని జైతవరం గ్రామ పంచాయతీ లో పంచాయితీ కార్యదర్శి కొల్లి నవీన్ కుమార్ ఆధ్వర్యం లో శుక్రవారం సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోడూరు సత్యవతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వారు సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.స్త్రీ విద్య విప్లవ కర్తగా సావిత్రి బాయి పూలే నిలిచారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయతీ రోడ్డు మీద కర్రల పొయ్యలు

### పట్టించుకోని పంచాయితీ సిబ్బంది



**మాడుగుల జనవరి 3 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎన్.ఎస్.ఆర్ గోడౌన్ వెనుక మోద మాంబ కొలనీ , స్థానిక 16 వ వార్డు మెంబర్ జవ్వాది వరహాలు వీధి లో పంచాయితీ రోడ్డు మీద కర్రల పొయ్యల ను పెట్టి రోడ్డు వెడల్పు ను తగ్గిస్తున్నారు.రోడ్డు మీద కర్రల పొయ్యలు పెట్టడమే కాకుండా వాటిని రోడ్డు మీద అడ్డుగా పెట్టారని ప్రశ్నించిన వారిపై దృష్పదజాలం తో వారిని తిడుతున్నారు.అలాగే ప్రశ్నించిన వారు పంచాయితీ కి కంప్లయింట్ చేస్తామని చెప్పిన కూడా , పంచాయితీ కే కాదు మీకు నచ్చిన చోట కంప్లయింట్ చేసుకోండి అని వారు అన్నారు.అంతే కాకుండా కర్రల పొయ్యలు తీయడానికి వీలు కాకుండా వాటిని మట్టి తో రోడ్డు కు గట్టిగా అదిమి పెట్టి పొయ్యలను పెడుతున్నారు. అలాగే రోడ్డు పై ఇసుక సిమెంట్ కలిపి దానిని రోడ్డు పై రెండు అడుగులు మందం గల గచ్చులా చేసి దానిపై నడవకుండా చేస్తున్నారు.అలాగే లోపల ఉన్న గృహాలకు వాహనాలు రాకుండా అడ్డుగా ఈ కర్రల పొయ్యలు వాహనాలు నీళ్ళ డ్రమ్ములు సైకిల్లు తదితర వాటిని అడ్డుగా పెడుతున్నారు. అడ్డుగా ఉన్నాయ ని తీసినందుకు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. కావున పంచాయితీ సిబ్బంది తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## మాడుగుల మీదుగా పాడేరుకు బస్సులు నడిపించాలని వినతి పత్రం అందజేసిన టీడీపీ బీజేపి నాయకులు




**మాడుగుల జనవరి 3 నవభూమి** మండల కేంద్రం మాడుగుల మీదుగా పాడేరు బస్సులు రాకపోకలు సాగించాలని కోరుతూ స్థానిక టీడీపీ బీజేపి నాయకులు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ దొన్ను దొర ని అరకు లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడుగుల మీదుగా పాడేరు కు బస్సులు రాకపోకలు సాగించాలని కోరారు.మాడుగుల కి అనుకోని కొన్ని గిరిజన గ్రామాలు ఉన్నాయి అని తెలిపారు.అలాగే మాడుగుల మండలాని కి అనుకోని గిరిజన గ్రామాలతో పాటు చీడికాడ మండలానికి చెందిన గ్రామాలు కూడా మాడుగుల మీద ఆధారపడి ఉన్నాయని తెలిపారు.ఈ నేపథ్యం లో మాడుగుల మీదుగా ప్రతి బస్సు రాకపోకలు సాగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మరువాడ ఈశ్వర రావు , కొట్టెడ నానాజీ , బీజేపి నాయకులు కొట్టేడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిపూడి రిజర్వాయర్‌కు గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరును పెట్టిన ప్రభుత్వం



**మాడుగుల జనవరి 3 నవభూమి :** విశాఖ తాటి పూడి రిజర్వాయర్ కు కొప్పు వెలమ పితామహుడు గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరు ను పెట్టి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు మాడుగుల నియోజక వర్గం టీడీపీ ఇన్చార్జి , రాష్ట్ర కొప్పు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వీ.జీ కుమార్ గురువారం తెలిపారు.జలాశయానికి కొప్పు వెలమ పితామహుడు గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరు పెట్టడం చాలా సంతోషం గా ఉందని ఆయన అన్నారు.అలాగే ఉత్తరాంధ్ర జిల్లాల వెలమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రాదాన్యత ఇస్తున్నారని ఆయన తెలిపారు.

## రైతులను నిర్లక్ష్యం చేయొద్దు: ఎమ్మెల్యే



**వెలుగోడు, నవభూమి** : రైతు సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం ఆయన వెలుగోడు జలాశయానికి అనుసంధానంగా వన్ఆర్ తూమ్‌ను తెలుగుగంగ అధికారులతో కలిసి పరిశీలించారు. వన్ఆర్ తూమ్ గేటు పని చేయకపోవడంతో సాగునీటి సమస్య తలెత్తడంతో రైతులు ఎమ్మెల్యేని కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. దీంతో ఆయన స్వయంగా జలాశయం వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను అధికారులు సత్వరమే పరిష్కరించాలని అన్నారు. తూముకు సంబంధించిన ఉక్కు పిన్ను ఉడిపోవడంతో గేటు మరమ్మతులకు గురైందని గంగ అధికారులు తెలిపారు. తూము సైతం 14 అడుగుల లోతులో నీటిలో ఉండటంతో మరమ్మతులకు కష్టంగా ఉందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నిపుణులను రప్పించి మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని సూచించారు. లేనిపక్షంలో వరి నారుమళ్లు ఎండిపోయి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దీంతో అధికారులు తూము మరమ్మతుల కోసం నిపుణులను రప్పించేందుకు ప్రయత్నాలు సాగించారు. ఎమ్మెల్యే వెంట కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షుడు బన్నూరు రామలింగారెడ్డి, మాజీ సర్పంచ్ కలాం, నాయకులు శంకరరెడ్డి, ఎల్లాల కృష్ణుడు, రసూల్, జాకీర్‌హుసేన్, సూర్యనారాయణ, రాజశేఖర్, తెలుగుగంగ ఈఈ శంకరరెడ్డి, డీఈ బాపూజీ, జేఈ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

## షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చేయాలి



**కర్నూలు నవభూమి** : షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ త్వరగా చేయాలని ఏపీ ఎమార్పీ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో ఎస్సీ ఉపకులాల ఏకసభ్య కమిషన చైర్మన రాజీవ్ రంజన మిశ్రాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భైరాపురం రాజు, సుధాకర్, ప్రతాప్, పూలరాజు, సూరిబాబు, సోల్మాన, విహార్, రాజశేఖర్, సుజాత, అయ్యమ్మ, రాధమ్మ పాల్గొన్నారు.మాదిగలకు న్యాయం చేయాలి: ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టీఎం రమేష్ మాదిగ అన్నారు. గురువారం చైర్మన రాజీవ్ రంజన మిశ్రాకు వినతి పత్రం అందజేశారు.క్రిమిలేయర్ వర్తింపజేయాలి: ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సంవత్సరానికి 15 లక్షల వార్షికాదాయం ఉంటే.. వారికి క్రిమిలేయర్‌ను వర్తింపజేయా లని జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కిం జానయ్య మాదిగ డిమాండ్ చేశారు. గురువారంచైర్మన రాజీవ్ రంజన మిశ్రాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాదిగ రత్నం, సత్యన్న మాదిగ, వీరపోగు సోమన్న, కాశపోగు సూరిబాబు, కాశపోగు పాల్గొన్నారు.రాష్ట్రంలో ఎస్సీ వర్గీక రణపై బీజేపీ, టీడీపీ కుట్రలను వ్యతిరేకిస్తున్నామని రాయలసీమ మాల మహానాడు రాష్ట్ర నాయకుడు యాట ఓబులేసు అన్నారు. గురువారం సునయన ఆడిటోరి యంలో షెడ్యూల్డ్ కులాల్లోని ఉప వర్గీకరణపై జిల్లా యంత్రాంగంతో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్సీ ఉపకులాల ఏకసభ్య కమి షన చైర్మన రాజీవ్ రంజన మిశ్రాకు మాల మహానాడు నాయకులు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రద్దుతో పాటు ఆర్టికల్ 341 ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు ను, క్రిమిలేరు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.